# విద్యుదయస్కాంత వర్ణపటం

**వర్ణపటం:** తరంగదైర్ఘ్యం లేదా పౌనపున్యాల సముదాయాన్ని వర్ణపటం అంటారు.

**విద్యుదయస్కాంత వర్ణపటం:** పరారుణ, దృగ్గోచర, అతినీలలోహిత, ఇతర వికిరణాలన్నింటి సముదాయాన్ని విద్యుదయస్కాంత వర్ణపటం అంటారు.

**విద్యుదయస్కాంత వికిరణాల లక్షణాలు:**

- ఈ వికిరణాలు ఒకదానితో మరొకటి లంబదిశలో కంపిస్తున్న విద్యుత్ క్షేత్రం $(\vec{E})$ అయస్కాంత క్షేత్రం $(\vec{B})$లను కలిగి ఉంటాయి.
- ఈ విద్యుత్, అయస్కాంత క్షేత్రాలు కాంతి ప్రసరించే దిశకు లంబంగా కంపిస్తుంటాయి. కాబట్టి ఈ తరంగాలకు తిర్యక్ తరంగాల లక్షణాలు ఉంటాయి.
- ఇవి కాంతి వేగంతో ప్రయాణిస్తాయి.
  శూన్యంలో కాంతి వేగం (C) = $3\times10^8$ మీ./సె.
- విద్యుదయస్కాంత తరంగాల ఉనికిని గుర్తించి, నిరూపించిన శాస్త్రవేత్త హెర్ట్జ్.
- ఈయన రేడియో, టెలివిజన్, టెలిఫోన్, టెలిగ్రాఫ్‌ల అభివృద్ధికి పునాది వేశారు.
- హెర్ట్జ్ కనుగొన్న కాంతి విద్యుత్ ఫలితాన్ని ఐన్‌స్టీన్ నిరూపించారు.

**ఐన్‌స్టీన్ ప్రతిపాదనలు:**

- $E = mc^2$ సూత్ర ప్రతిపాదన.
- సాపేక్షతా సిద్ధాంతం
- కాంతి విద్యుత్ ఫలితం నిరూపణ. ఈ ప్రయోగానికి 1921లో నోబెల్ బహుమతి లభించింది.

**విద్యుదయస్కాంత వర్ణపటంలోని వివిధ వికిరణాలు వాటి తరంగదైర్ఘ్యాల అవధులు**




1. దృగ్గోచర వర్ణపటం
2. పరారుణ(IR) వర్ణపటం
3. మైక్రో తరంగాలు
4. రేడియో తరంగాలు
5. అతినీలలోహిత (UV) వర్ణపటం
6. ఎక్స్(X) కిరణాలు
7. గామా($\gamma$) కిరణాలు

www.sakshieducation.com

## దృగ్గోచర వర్ణపటం

ఒక తెల్లని పతన కిరణం పట్టకంపై పతనం చెందిన తర్వాత, వక్రీభవనం చెంది 7 రంగులుగా విడిపోయి ఏర్పరచిన వర్ణపటాన్ని దృగ్గోచర వర్ణపటం అంటారు.




**తరంగదైర్ఘ్య అవధి:**

0.4μm - 0.7μm (or) (μm= $10^{-6}$m)

4000¯ - 7000¯ (¯ = $10^{-10}$m)

- పరమాణువుల్లోని ఉత్తేజ వేలన్సీ ఎలక్ట్రాన్లు, తిరిగి వాటి స్థానాలకు పడిపోవడం వల్ల దృగ్గోచర వర్ణపటం ఉద్గారమవుతుంది.
- ఒక వస్తువు నుంచి ఉద్గారమయ్యే కాంతి వర్ణం, అది తయారైన పదార్థంలోని పరమాణువుల లక్షణాలను బట్టి ఉంటుంది.

**ఉదా:** టపాకాయల నుంచి వచ్చే కాంతి రంగులు.

**ఊదారంగు(Violet):**

- ఇది మానవుని కంటికి ప్రమాదకరం.
- దీనికి అధిక వక్రీభవనం, అధికశక్తి ఉంటుంది.
- ఊదారంగు తరంగదైర్ఘ్యం అత్యల్పం.

**ఇండిగో(Indigo):**

- దీన్ని కూడా మానవుడి కన్ను చూడలేదు.

VIBGYORలో మిగిలిన రంగులు BGYOR. వీటికి మధ్యలో ఉండే రంగు పసుపు. కాబట్టి VIBGYORలో మాధ్యమిక రంగుగా పసుపును తీసుకుంటారు.

**నీలం (Blue):** కాంతి పరిక్షేపణం వల్ల ఆకాశం నీలంరంగులో కనిపిస్తుంది.

- ఇది కిరణజన్య సంయోగక్రియకు దోహదపడుతుంది.

**ఆకుపచ్చ (Green):** మానసిక ఒత్తిడిని దూరం చేసి, మానవుడి కంటికి మానసిక ఆనందాన్ని కలిగిస్తుంది.

- రోగికి ఆత్మస్థైర్యం కలిగేలా ఆసుపత్రిలో ఈ రంగు పరదాలు, దుస్తులు వాడతారు.
- ఆకుపచ్చ రంగు తరంగదైర్ఘ్యం 5560¯.

**ఆరెంజ్(Orange):** ట్రాఫిక్ సిగ్నల్‌లో ఈ రంగును సంసిద్ధతను తెలపడానికి ఉపయోగిస్తారు.

**ఎరుపు(Red):** ట్రాఫిక్ సిగ్నల్‌లో వాహనాలను నిలపడానికి.

- ప్రమాద సంకేతాలను తెలుపడానికి.

www.sakshieducation.com

- ఫొటోగ్రాఫిక్ ఫిల్మ్ డెవలపింగ్ రూంలో వెలుతురు కోసం వాడతారు.
- ఈ రంగుకు అత్యల్పశక్తి, అత్యధిక తరంగ దైర్ఘ్యం ఉంటుంది.
- కిరణజన్య సంయోగక్రియకు అధికంగా ఉపయోగపడుతుంది.

### పరారుణ వర్ణపటం

- దీన్ని హెర్షల్ అనే శాస్త్రవేత్త కనుగొన్నారు.
- పదార్థాల్లోని అణువుల భ్రమణ లేదా కంపన చలనాల స్థితుల్లో మార్పు జరగడం వల్ల పరారుణ కిరణాలు ఉద్గారమవుతాయి.
- ఈ కిరణాలు ఉష్ణజనకాలైన ఎలక్ట్రిక్ హీటర్, వేడిగా ఉన్న సోల్డరింగ్ ఐరన్, వేడిగా ఉన్న ఇస్త్రీపెట్టె నుంచి ఉత్పత్తి అవుతాయి.
- ఇవి మానవుడి కంటికి కనిపించవు.
- సాధారణ సోడా గాజు పరారుణ వికిరణాలను శోషణం చేస్తుంది.
- రాక్‌సాల్ట్‌తో తయారైన పట్టకాలు, ఈ వికిరణాలను శోషణం చేసుకోవు. కాబట్టి వీటి సహాయంతో పరారుణ కిరణాలను పరిశీలించవచ్చు.

**పరారుణ వికిరణాల ఉనికిని పరిశీలించే ఉష్ణశోధకాలు:**

1) ఉష్ణమాపకాలు
2) థర్మోపైల్‌లు
3) బోలోమీటర్లు

- **తరంగదైర్ఘ్య అవధి:** 0.7μm - 100μm

**ప్రయోజనాలు:**

- శారీరక చికిత్స(మర్దన)లకు, పక్షవాతం తగ్గించడానికి.
- చీకటిలో ఫొటోలు తీయడానికి.
- గోడలపై ఉండే చిత్రాలు, చిత్రలేఖనం తొలగించడానికి.
- రహస్య సంకేతాలు ప్రసారం చేయడానికి.
- టి.వి. రిమోట్ కంట్రోల్‌లో ఉపయోగిస్తారు.

### మైక్రో తరంగాలు

- వీటిని కనుగొన్న శాస్త్రవేత్త హెర్ట్జ్. (ఈయన పేరుమీదనే పౌనపున్యం ప్రమాణం హెర్ట్జ్ అని పేర్కొంటారు)
- ఇవి సాధారణంగా $10^9$ Hz-$10^{11}$ Hz ల మధ్య కంపిస్తున్న విద్యుదయస్కాంత డోలకాల నుంచి ఉత్పత్తి అవుతాయి.
- **తరంగదైర్ఘ్య అవధి:** 10 μm - 10m

**మైక్రోతరంగాల అనువర్తనాలు:**

- RADAR - RAdio Detection and Ranging
  రాడార్‌ను కనుగొన్న శాస్త్రవేత్త వాట్సన్
- **టెలిమెట్రి:** Tele = దూరం, metry = కొలత
  దూరపు వస్తువుల మధ్యదూరాలు కొలవడానికి.
- మైక్రోవేవ్ ఓవెన్‌లో వీటిని ఉపయోగిస్తారు. (మైక్రోవేవ్ ఓవెన్ ఆవిష్కర్త సెన్సర్)

www.sakshieducation.com

- ఉపగ్రహాల ద్వారా సమాచార ప్రసారం లో ఉపయోగిస్తారు.

### రేడియో తరంగాలు

- తక్కువ పౌనపున్యాలు ఉండే విద్యుదయస్కాంత డోలకాల నుంచి ఉద్గారమవుతాయి.
- ఇవి సరైన విద్యుత్ వలయంలో ఎలక్ట్రాన్లలకు త్వరణం కలిగించడం వల్ల ఉత్పత్తి అవుతాయి.
- **తరంగదైర్ఘ్య అవధి:** 1 m -100 km

**రేడియో తరంగాల అనువర్తనాలు:**

- సమాచారాన్ని సుదూర ప్రాంతాలకు చేరవేయడానికి.
- రేడియో ఖగోళశాస్త్రంలో ఉపయోగిస్తారు.
- దృశ్యామాన దూరదర్శినితో కనుగొనలేని విషయాలు కనుగొనేందుకు.

### అతినీలలోహిత వర్ణపటం

- దీన్ని కనుగొన్న శాస్త్రవేత్త రిట్టర్.
- పరమాణువులోని అధికశక్తి ఉండే ఎలక్ట్రాన్ల సంక్రమణం వల్ల ఈ కిరణాలు ఉత్పత్తి అవుతాయి.
- సూర్యుడిలో స్థానాంతర చలనం ఉండటం వల్ల, అతినీలలోహిత కిరణాలను సూర్యుని నుంచి కూడా గ్రహిస్తాం.
- **తరంగదైర్ఘ్య అవధి:** 1 nm - 0.4μ.

**అతినీలలోహిత వర్ణపటం అనువర్తనాలు:**

- ఆహార పదార్థాలు నిల్వ చేయడానికి.
- కుళ్లిన, మంచి కోడిగుడ్లను వేరు చేయుడానికి.
- సహజ, కృత్రిమ దంతాలు వేరు చేయడానికి.
- అసలు, నకిలీ డాక్యుమెంట్లు పరిశీలించడానికి.
- వేలిముద్రలు విశ్లేషించడానికి.
- కాన్సర్ వ్రణాలను గుర్తించడానికి.
- టి.వి., రేడియో ప్రసార కార్యక్రమాల్లో.

**అనర్థాలు**:

i. ఓజోన్ ($O_3$) పొర పాడవుతుంది. (సెప్టెంబర్ 16ను ఓజోన్‌డేగా నిర్వహిస్తారు.)

ii. చర్మవ్యాధులు, కాన్సర్ లాంటి వ్యాధులు వస్తాయి.

- వాతావరణంలో ఉండే ఓజోన్, సూర్యుడి నుంచి విడుదలయ్యే అతినీలలోహిత వికిరణాల నుంచి మనల్ని రక్షిస్తుంది.
- వాయు- ద్రావణ పిచికారీ, శీతలీకరణ యంత్రాలు, ఇతర కలుషితాల నుంచి విడుదలయ్యే ఫ్లోరోకార్బన్‌తో, ఓజోన్ రసాయన చర్య జరపడం వల్ల ఆ పొర క్షీణిస్తుంది.

### ఎక్స్ (X) - కిరణాలు

- వీటిని 1895లో రాంట్‌జన్ అనే శాస్త్రవేత్త కూలిడ్జ్‌నాళంలో కనుగొన్నారు. ఈయనకు 1901లో నోబెల్ బహుమతి లభించింది.
- పరమాణువు లోపలి ఎలక్ట్రాన్ల పరివర్తన వల్ల, విభిన్న తరంగదైర్ఘ్యాలున్న X-కిరణాలు ఉత్పత్తి అవుతాయి.
- పతన ఎలక్ట్రాన్లను లక్ష్య పరమాణువులతో, రుణ త్వరణానికి గురిచేయడం వల్ల కూడా అవిచ్ఛిన్న తరంగదైర్ఘ్యాలున్న

X- కిరణాలను ఉత్పత్తి చేయవచ్చు.

- **తరంగదైర్ఘ్య అవధి:** 0.001nm (0.01$^{-}$) - 10nm (100$^{-}$)

X-కిరణాలు రెండు రకాలు అవి...

1. దృఢ X- కిరణాలు
2. మృదు X- కిరణాలు

**దృఢ X-కిరణాలు:**

- తరంగదైర్ఘ్య అవధి 0.01 $^{-}$ - 10 $^{-}$
- స్ఫటికాల్లోని పరమాణువుల మధ్య 0.1$^{-}$-10$^{-}$ అవధిలో ఖాళీ ఉంటుంది. కాబట్టి వీటిని ఉపయోగించి పదార్థ నిర్మాణం తెలుసుకోవచ్చు.
- పరిశ్రమల్లో వస్తువులను శోధించటానికి ఉపయోగిస్తారు.
- పైపులు, డ్యాంలలో రంధ్రాలను గుర్తించటానికి ఉపయోగిస్తారు.
- ప్రయాణికుల లగేజీని తనిఖీ చేయడానికి ఉపయోగిస్తారు.

## గామా ($\gamma$) - కిరణాలు

- వీటిని కనుగొన్న శాస్త్రవేత్త విల్లార్డ్.
- ఒక ఉత్తేజ కేంద్రకం, తన భూస్థాయిని చేరుకునేటప్పుడు ఉత్పత్తి అవుతాయి.
- రేడియో ధార్మిక పదార్థాలు $U^{235}$ లాంటివి ఉద్గారం చేస్తాయి.
- **తరంగదైర్ఘ్య అవధి:** 0.0001nm (0.001$^{-}$) - 0.1nm (1$^{-}$)
- వీటిని మానవ శరీరం ద్వారా పంపించొద్దు. వీటికి అత్యధిక శక్తి ఉండటం వల్ల ఎముకల ద్వారా కూడా ప్రయాణిస్తాయి.

## మృదు X - కిరణాలు

- **వీటి తరంగదైర్ఘ్య అవధి:** 10 $^{-}$ 100 $^{-}$
- మృదు X – కిరణాలు మానవ శరీర భాగాల ద్వారా చొచ్చుకొని పోతాయి. కానీ ఎముకల ద్వారా చొచ్చుకుపోలేవు. కాబట్టి వీటిని వైద్యరంగంలో ఉపయోగిస్తారు.
- **రేడియోగ్రఫీ:** X- కిరణాలను ఉపయోగించి రోగనిర్ధారణ చేయడాన్ని రేడియోగ్రఫీ అంటారు.
- **రేడియోథెరపీ:** X- కిరణాలను ఉపయోగించి రోగ నివారణ చికిత్స చేయడాన్ని రేడియోథెరపీ అంటారు.
- **రేడియాలజిస్ట్:** X- కిరణాలను ఉపయోగించి చికిత్స చేసే వైద్యుణ్ని రేడియోలజిస్ట్ అంటారు.
- X- కిరణాలను సి.టి. స్కానింగ్ (కంప్యూటరైజ్డ్ టోమోగ్రఫీ)లో కూడా ఉపయోగిస్తారు.
- జీర్ణ సంబంధ సమస్యలను తెలుసుకునేందుకు రోగికి ఎక్స్-రే తీయడానికి ముందు $BaSO_4$ (బేరియం సల్ఫేట్) ద్రావణాన్ని తాగిస్తారు. ఈ ద్రావణం X- కిరణాలను శోషించుకునే శరీరభాగాలను పరిశీలించడానికి దోహదపడుతుంది. కాబట్టి $BaSO_4$ను బేరియం మీల్స్ అని పిలుస్తారు.

www.sakshieducation.com